రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.




దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!


సంపుటి : 02 సంచిక : 314 మంగళవారం 02-12-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-


## ఏకగ్రీవాల పేరున

# ఎన్నికల వేలంపాటలు

- అమ్మకోవడం, కొనుక్కోవడం, "జూదంగా మారిన స్థానిక ఎన్నికలు"
- అధికార, ప్రతిపక్షల్లో ఆశాస్త్రియ దోస్తానా పిరికెడు మంది ఎస్సీ ఎస్టీ బీసీలకు ప్రయోజనం, అశేషంగా ఉన్న బడుగు బలహీనల నోట్లో మట్టి కొట్టడమే అని కొనసాగుతున్న ప్రజలఅభిప్రాయాలు
- బలవంతపు వేలం పాటలు, ఏకగ్రీవ ఎన్నిక పేరున కొనుక్కున్న పదవులతో అధికారులను కీలు బొమ్మలుగా మార్చుకొని, జాతి సంపద, ప్రభుత్వ భూములు, ప్రకృతి వనరుల దోపిడి కొన సాగిస్తారు అని రాజకీయ విశ్లేషకుల్లో కొనసాగుతున్న భిన్న విమర్శలు..








గత పది ఏళ్లు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పాలన రాష్ట్రంలో ఫక్తు రాజకీయం పేరిట కనీసం ప్రతిపక్షం లేకుండా ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లాగా క్రయ విక్రయాలకు తెరతీసింది అభిప్రాయాలు ఉన్నాయనేది తెలిసిందే ,నిరవధికంగా ఏండ్ల తరబడి అధికారానిక అలవాటు పడి, కొనసాగిన కొంతమంది ఎమ్మెల్యేలు ఎంపీలు, కాంగ్రెస్,తెలుగుదేశం, పార్టీ ల మాతృ సంస్థలకు హ్యాండ్ ఇచ్చారు అనేది ఓపెన్ సీక్రెట్, నైతికతను కోల్పోయి అధికారమే పరమావధిగా వా ళ్ళంతా కెసిఆర్ కారు ఎక్కారు.. తెలుగుదేశం పార్టీని కాంగ్రెస్ పార్టీని అటకెక్కించారు అనే విమర్శలు కూడా బలంగానే ఉన్నాయి. కెసిఆర్ కు 10 ఏళ్లలో అధికారం కళ్ళకెక్కి, రాజకీయ అహంకారం ప్రదర్శించారు, తను మాట్లాడిన తీరునే.. తన కుటుంబ సభ్యులను కూడా మైకా సురులను చేశారు, తెలంగాణా ప్రజలను మాటల గారడీతో మత్తులో ఉంచి, కుటుంబ పాలన అలవోకగా సాగించారు అని వ్యతిరేక నిశ్శబ్ద విప్లవం తెలంగాణను ఆవరించింది. చిలికి చిలికి గాలి వానై చివరకు కర్రు కాల్చి వాత పెట్టారు.. జనం తిరగబడ్డారు, మూలుగుతూ మూలకు పడ్డ కాంగ్రెస్ కు ఊత కర్రను అందించి తిరిగి అధికారాన్ని కట్టబెట్టారు, గతాన్ని జరిగిన నష్టాన్ని జ్ఞాపకం చేసుకొని వర్తమానంలో కాంక్రీట్ పునాది వేసుకోవలసిన కాంగ్రెస్ పార్టీ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నైతికంగా వైఫల్యం చెందుతోంది అని కాంగ్రెస్ పార్టీలోని నిజాయితీ వర్గాలు లోలోన ప్రస్తుతం గునుగుతున్నాయి, సర్పంచ్ పదవులు వార్డులు, ఉప సర్పంచ్ పదవులు ఏకగ్రీవం పేరిట, పలుకుబడి, ధన భలం ఉన్నోళ్లకు -బ్రాందీ షాప్స్ వేలం పాటల్లాగ,లేదా జూదం లాగా మారిపోయాయి,అని సామాన్యులు సగటు మనుషులు విచారణ వ్యక్తం చేస్తున్నారు అనే టాక్ నడుస్తోంది



## ఓటమిని ఒప్పుకొనే మనసు విపక్షానికి లేదు-

# చట్టసభల్లో డ్రామాలొద్దు

- ప్రధాని మోదీ

- పార్లమెంట్ సమావేశాలకు ముందు మాట్లాడిన ప్రధాని మోదీ
- రాజకీయ వైరుధ్యాలను పక్కనపెట్టి నిర్మాణాత్మక చర్చ జరపాలని వెల్లడి
- పార్లమెంటులో డ్రామాలు కాకుండా విధానాలపై చర్చ జరగాలన్న ప్రధాని
- విపక్షాలు ఓటమి బాధ నుంచి బయటపడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచన
- కొత్తగా ఎన్నికైన, యువ ఎంపీలకు మాట్లాడే అవకాశం కల్పించాలని వ్యాఖ్యలు
- భారత్ ప్రజాస్వామ్యాన్ని, ఆర్థిక ప్రగతిని ప్రపంచం గమనిస్తోందని వెల్లడి

**ఢిల్లీ :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఓటమిని కొన్ని పార్టీలు జీర్ణించుకోలేక పోతున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ విమర్శించారు. భేదాభిప్రాయాలన్నీ పక్కన పెట్టి పార్లమెంటు శీతాకాల సమావేశాలను విజయవంతం చేయాలని విపక్ష పార్టీలకు ఆయన పిలుపునిచ్చారు. దేశానికి ఉపయోగపడే బలమైన విధానాలు, చట్టాలు పార్లమెంటులో ఆమోదం పొందేందుకు సహకరించాలని కోరారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముందు దేశ ప్రజలను ఉద్దేశించి ఈమేరకు ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల తరహాలో ఈ సెషన్ వృథా కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రతిపక్షాలకు ప్రధాని సూచించారు. నాటకాలు ఆడే అవకాశం సదా ఉంటుందని, ఎవరికైనా డ్రామాలు వేయాలని ఉంటే వేయొచ్చని మోదీ వ్యాఖ్యానించారు. కానీ పార్లమెంటులో ఆడాల్సింది డ్రామా కాదని, ఇది డెలివరీ జరగాల్సిన చోటు అని పేర్కొన్నారు. బిహార్ ఎన్నికల్లో ఓడిపోయామనే బాధలో కొన్ని పార్టీలు ఇప్పటికే చాలా

మిగతా 2లో

# పార్లమెంట్ సమావేశాలు కుదించడంపై ప్రతిపక్షాల ఆగ్రహం



- -20 రోజుల నుంచి 15 రోజులకు పార్లమెంటు సమావేశాల కుదింపు
- -సమావేశాలను సజావుగా జరిపే ఉద్దేశం కనిపించడం లేదన్న శివసేన ఎంపీ ప్రియాంక
- -పార్లమెంటులో చర్చను అణచివేయాలని ప్రభుత్వం చూస్తోందన్న కాంగ్రెస్ నేత సురేంద్ర రాజ్ పుత్

పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదించడంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. సాధారణంగా ఈ సమావేశాలు 20 రోజులు జరుగుతాయి. అయితే, ఈసారి 15 రోజుల పాటు మాత్రమే జరగనున్నాయి. నేటి నుంచి ఈ నెల 19 వరకు సమావేశాలు జరగనుండగా, ఇందులో నాలుగు రోజులు సెలవులు ఉన్నాయి. శీతాకాల సమావేశాలను కుదించడంపై శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) ఎంపీ ప్రియాంక చతుర్వేది విమర్శలు చేశారు.పార్లమెంట్ సమావేశాలను సజావుగా జరిపే ఉద్దేశం అధికార పక్షానికి ఉన్నట్లు కనిపించడం లేదని ప్రియాంక చతుర్వేది అన్నారు. అహంకారంతో ప్రతిచోట అధికారం నిలుపుకుంటామనే భావన

మిగతా 2లో

# రైతుబంధు, రుణమాఫీపై కుట్ర: రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ఫైర్


- రేవంత్ సర్కార్ రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని హరీశ్ విమర్శ
- రైతుబంధును ఒకే పంటకు కుదించే కుట్ర చేస్తున్నారని మండిపాటు
- సోయా, మక్క రైతుల ఖాతాల్లో 48 రోజులైనా డబ్బులు జమ కాలేదని ఆరోపణ



# అధికార, విపక్షాలకు సమాన అవకాశం కల్పించాలి

-రాజ్యసభలో ఖర్గే

-ప్రతిపక్షాల తరపున రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఖర్గే



రాజ్యసభ ఛైర్మన్‌గా అధికార, విపక్షాలకు సమాన అవకాశం కల్పించాలన్నారు రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే. ప్రతిపక్షాల తరఫున రాధాకృష్ణన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, సభలో కార్యకలాపాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాల సహకారం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, రాజ్యసభలో చేసిన ప్రసంగాన్ని గుర్తుచేశారు ఖర్గే. రాజ్యసభ ఛైర్మన్‌గా తొలిసారి కార్యకలాపాలను ఆరంభించిన ఆయనకు సభ సభ్యులు స్వాగతం పలికారు."రాజ్యసభ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మీకు నా తరఫున, ప్రతిపక్షాల తరఫున హృదపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. రాజ్యసభ కస్టోడియన్‌గా ప్రభుత్వం, ప్రతిపక్షం


మిగతా 2లో

# ఏకగ్రీవాల పేరున

# ఎన్నికల వేలంపాటలు

- అమ్మకోవడం, కొనుక్కోవడం, "జూదంగా మారిన స్థానిక ఎన్నికలు"
- అధికార, ప్రతిపక్షల్లో ఆశాస్త్రియ దోస్తానా పిరికెడు మంది ఎస్సీ ఎస్టీ బీసీలకు ప్రయోజనం, అశేషంగా ఉన్న బడుగు బలహీనల నోట్లో మట్టి కొట్టడమే అని కొనసాగుతున్న ప్రజలఅభిప్రాయాలు
- బలవంతపు వేలం పాటలు, ఏకగ్రీవ ఎన్నిక పేరున కొనుక్కున్న పదవులతో అధికారులను కీలు బొమ్మలుగా మార్చుకొని, జాతి సంపద, ప్రభుత్వ భూములు, ప్రకృతి వనరుల దోపిడి కొన సాగిస్తారు అని రాజకీయ విశ్లేషకుల్లో కొనసాగుతున్న భిన్న విమర్శలు..








గత పది ఏళ్లు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పాలన రాష్ట్రంలో ఫక్తు రాజకీయం పేరిట కనీసం ప్రతిపక్షం లేకుండా ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లాగా క్రయ విక్రయాలకు తెరతీసింది అభిప్రాయాలు ఉన్నాయనేది తెలిసిందే ,నిరవధికంగా ఏండ్ల తరబడి అధికారానిక అలవాటు పడి, కొనసాగిన కొంతమంది ఎమ్మెల్యేలు ఎంపీలు, కాంగ్రెస్,తెలుగుదేశం, పార్టీ ల మాతృ సంస్థలకు హ్యాండ్ ఇచ్చారు అనేది ఓపెన్ సీక్రెట్, నైతికతను కోల్పోయి అధికారమే పరమావధిగా వా ళ్ళంతా కెసిఆర్ కారు ఎక్కారు.. తెలుగుదేశం పార్టీని కాంగ్రెస్ పార్టీని అటకెక్కించారు అనే విమర్శలు కూడా బలంగానే ఉన్నాయి. కెసిఆర్ కు 10 ఏళ్లలో అధికారం కళ్ళకెక్కి, రాజకీయ అహంకారం ప్రదర్శించారు, తను మాట్లాడిన తీరునే.. తన కుటుంబ సభ్యులను కూడా మైకా సురులను చేశారు, తెలంగాణా ప్రజలను మాటల గారడీతో మత్తులో ఉంచి, కుటుంబ పాలన అలవోకగా సాగించారు అని వ్యతిరేక నిశ్శబ్ద విప్లవం తెలంగాణను ఆవరించింది. చిలికి చిలికి గాలి వానై చివరకు కర్రు కాల్చి వాత పెట్టారు.. జనం తిరగబడ్డారు, మూలుగుతూ మూలకు పడ్డ కాంగ్రెస్ కు ఊత కర్రను అందించి తిరిగి అధికారాన్ని కట్టబెట్టారు, గతాన్ని జరిగిన నష్టాన్ని జ్ఞాపకం చేసుకొని వర్తమానంలో కాంక్రీట్ పునాది వేసుకోవలసిన కాంగ్రెస్ పార్టీ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నైతికంగా వైఫల్యం చెందుతోంది అని కాంగ్రెస్ పార్టీలోని నిజాయితీ వర్గాలు లోలోన ప్రస్తుతం గునుగుతున్నాయి, సర్పంచ్ పదవులు వార్డులు, ఉప సర్పంచ్ పదవులు ఏకగ్రీవం పేరిట, పలుకుబడి, ధన భలం ఉన్నోళ్లకు -బ్రాందీ షాప్స్ వేలం పాటల్లాగ,లేదా జూదం లాగా మారిపోయాయి,అని సామాన్యులు సగటు మనుషులు విచారణ వ్యక్తం చేస్తున్నారు అనే టాక్ నడుస్తోంది

**తొలిసమయం, ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ డిసెంబర్ 1:**

**మానుకోట నియోజక వర్గం ఓ మండలానికి చెందిన గ్రామంలో ప్రజా స్వామ్యాన్ని పరిహాసం చేస్తున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ ఆశాస్త్రీయ పొత్తులు..**

**-ఎన్నికల వ్యాపారం లో ప్రశ్నార్ధకమవుతున్న బీజేపీ అభ్యర్థుల భవిష్యత్తు.**

మానుకోట నియోజక వర్గంలో ఓ మండలంలోని ఓ గ్రామ ఎన్నికల నామినేషన్ తతంగం నిస్సిగ్గుగా మార్చారనే విమర్శలు వెళువెత్తుతున్నాయి.ఎన్నికలను ఫక్తు వ్యాపారంగా మార్చుకొని, అధికారాన్ని వస్తు మార్పిడిలా మార్చుకున్నారు అని, ప్రజలు వాపోతున్నారు. ఆ గ్రామం లో ఆధిపత్య కులానికి చెందిన ఇద్దరు రెడ్లు గత స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీపడ్డారు, బిఆర్ ఎస్ బ్యానర్ సర్పంచ్ గా గెలిచిన రెడ్డికి ప్రస్తుతం కాంగ్రెస్ బ్యానర్ పై( తల్లి) నిలుస్తున్న రెడ్డి కి రాజకీయవైరద్యాల కన్నా రాజకియ సహజీవనం ఏర్పాటు అయ్యింది, ఓ మజిలీ నువ్వు ఓ మజిలీ నేను అన్నట్లుగా పార్టీ జెండాలకు అతీతంగా సర్పంచ్ పదవిని రెడ్లు దొడ్లో కట్టేసుకొని స్థానిక ఎన్నికలను ఆశాస్త్రీయ పొత్తులతో ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్నారని గుస గుసలు కొన సాగుతున్నాయి.ఈ రాజకీయ దురుద్దేశ్యల వలన అశేషంగా ఉన్న ఊరి జనాలు నష్ట పోతారని రెండు పార్టీల్లోనూ భవిష్యత్ తరాల సమర్థవంతమైన నాయకత్వానికి వీళ్లు ప్రతిబందంగా ఉంటారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఆ మండలం కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీలన చక్రం తిప్పేది కూడా ఈ ఇద్దరు రెడ్లు కాకుండా ఇంకో ఇద్దరు రెడ్లు ఇంకో ఆధిపత్య సామాజిక వర్గానికి ఓ లీడర్లు మొత్తం స్థానికి సంస్థల ఎన్నికల చక్రం తిప్పుతూ... కీ రోల్ నడిపిస్తున్నారని అనే అభిప్రాయాలు ఉన్నాయి.. అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంటరీ ఎన్నికల్లో గణనీయమైన ఓటు బ్యాంకు ను ప్రోది చేసుకున్నా బీజేపీ అభ్యర్థులు పోటీలో నీటారుగా నిలువకుండా, బయ బ్రాంతులకు గురి అవుతున్నారా? లేక రేటు సరిగాకుదురుత లేదో ఏమో గాని బీజేపీ అభ్యర్థుల నామినేషన్ పై సర్వత్రా ఉత్కంఠగా మారిందని బలమైన అభిప్రాయాలు ఉన్నాయి.. ఆ వూళ్ళో ఇంకా నామినేషన్ ప్రక్రియ పూర్తి కాలేక పోవడానికి కారణం కూడా వీళ్ళ సంకుచితత్వ,నిరంకుశ, ఆధిపత్య ధోరణే అనికూడా టాక్ నడుస్తోందిఈ మండలం లో ప్రతిపక్షంగా నిలబడ వలిసిన రెడ్లు, కూడా బిఆర్ఎస్ వాళ్లతో క్విడ్ ప్రోకోకు పాల్పడ్డారు, వివాద స్పద భూముల్లో బిఆర్ ఎస్ వాళ్లతో రియల్ దందాలు, చేస్తూ చేతులు తడుపు కున్నారు అనే టాక్ ఉండడం గమనార్హం.. ఈ విధమైన ఆశాస్త్రియమైన పొత్తుల తో ఆ మండలం లోని అన్ని పార్టీలకు చెందిన పెడికెడు మందికి లబ్ధి చేకూరగా, మండలం లోని అశేషంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బ్రతుకుల్లో మట్టి కొడుతున్నారని, ప్రచారం జోరుగా సాగుతోందిలి గ్రామాలు దేశాభివృద్ధికి పట్టుకోమ్మలు, స్థానికి ఎన్నికల్లో, పదవులు అమ్మకాలు, కొనుక్కోవడాలు,వేలం పాటల ద్వారా పదవులు కొనుక్కునే నాయకులు ప్రజల కష్ట సుఖల్లో భాగస్తులు కాలేరు,ప్రజా స్వామ్యాన్ని గౌరవించ లేరు, ఏకోన్ముఖ పాలన చేస్తారు, వేలం పాటల ద్వారా పదవులు దక్కించుకున్న విధానం ఏకగ్రీవం అనే పదాన్ని అవహేళన చేస్తుంది, ఎన్నికల ముసుగులో ప్రజాస్వామ్యాన్ని కంపు కొట్టించే దుర్మార్గపు జాతి సంపదను, ప్రభుత్వ భూములను, ప్రకృతి వనరులను అధికారాన్ని అడ్డుపెట్టుకొని బఫ్ భోజనంగా బోంచేస్తారు,అబద్ధపు అక్రమకేసులతో ప్రజలను బెదిరిస్తారు, గ్రామ స్వరాజ్యాన్ని నిర్మించలేరు, ధనస్వామ్యంగా మారుస్తారు, ప్రజాస్వామ్య తీర్పు కాకపోగా... ఏకగ్రీవాల పేరుతో ప్రజాస్వామ్య ప్రక్రియ ను నిర్వీర్యం చేయడమే అనే అభిప్రాయాలు ఆ మండల ప్రజల్లో సర్వత్రా కొనసాగుతున్నాయి అశేషంగా నిస్సహాస్థితిలో ఉన్న పేద మధ్య తరగతి,ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలు నిప్పులు చేరుగు తున్నారు ప్రజా స్వామ్యం లో అధికార ప్రశతిపక్షల్లో స్పష్టమైన రాజకీయాలు దృక్పదాలు లేకుంటే ప్రజా కంఠకులు, స్వార్థ పరుల చేతుల్లో బ్యూరోక్రాట్స్ కీలు బొమ్మలు అవుతారు, అవాంచిత, ఆవలక్షణాలు ఉన్న నాయకులను ప్రోత్సహస్తూ అనారోగ్య రాజకియ సమాజాన్ని ఆవిష్కరణ చేస్తారు అనే విశ్లేషణలు బుద్ది జీవుల్లోనూ సాధారణ ప్రజల్లో కొనసాగుతున్నాయి

## డిజిటల్ అరెస్ట్ మోసాలపై సీబీఐ దర్యాప్తునకు సుప్రీంకోర్టు ఆదేశం

అనుమతి ఇవ్వాలంటూ బంగాల్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ సహా అన్ని రాష్ట్రాలకు సూచించింది. దీంతో పాటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు నోటీసులు జారీ చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చితో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. హరియాణాలో వృద్ధ దంపతులు డిజిటల్ అరెస్ట్ బారిన పడిన ఘటనను సుమోటోగా స్వీకరించిన సుప్రీం, ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు దీని బారిన అధికంగా పడుతున్నారని అభిప్రాయపడింది.

**'ఏఐ, మెషీన్ లర్నింగ్ లాంటి సాంకేతికతను ఎందుకు వినియోగించట్లేదు'**

సైబర్ మోసాలకు ఉపయోగించిన బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేయడంలో ఏఐ, మెషీన్ లర్నింగ్ లాంటి సాంకేతికతను ఎందుకు వినియోగించడం లేదని ప్రశ్నించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ జోక్యం చేసుకుని వివరాలు అందించాలని, డిజిటల్ అరెస్ట్ కేసుల్లో సీబీఐ దర్యాప్తునకు సహకారం అందించాలని ఆదేశించింది. పౌరులను మోసం చేయడంలో సహకారం అందించిన బ్యాంక్ అధికారులను గుర్తించాలని సీబీఐకి చెప్పింది. ఆఫ్‌శోర్ ట్యాక్సులు ఉన్న దేశాల్లో ఉంటూ మోసాలకు పాల్పడున్న నేరస్థులను పట్టుకునేందుకు ఇంటర్‌పోల్ సాయం తీసుకోవాలని సీబీఐకి సూచించింది. సైబర్ మోసాలకు వాడే అవకాశం ఉన్నందున ఒక వ్యక్తికి అనేక సిమ్‌లు కేటాయించకుండా టెలికాం ఆపరేటర్లు ఆదేశాలు ఇవ్వాలని టెలికాం మంత్రిత్వ శాఖను అదేశించింది. ఆన్‌లైన్ మోసాలను అడ్డుకునేందుకు సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెప్పింది. దీనిపై కేంద్ర హోం, టెలికాం, ఆర్థిక సహా పలు శాఖల స్పందన తెలియజేయాలంటూ సొలిసిటర్ జనరల్‌ను ఆదేశించింది. ప్రజలను మోసం చేసే ఖాతాలను ఫ్రీజ్ చేసేలా సీబీఐ సహా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని పోలీసు దర్యాప్తు సంస్థలకు స్వేచ్ఛ ఇవ్వాలని అభిప్రాయపడింది.ప్రస్తుతం ఆన్‌లైన్ మోసాలు మరింత అధునాతనంగా మారిపోతున్నాయి. దీనికి 'డిజిటల్ అరెస్ట్' పేరుతో చేసే మోసమే ఒక ప్రధాన ఉదాహరణ. ఇందులో మోసగాళ్లు చట్టాన్ని అమలు చేసే అధికారులుగా నటిస్తూ, ఇక్కడ వ్యక్తులకు వాట్సాప్/స్కైప్ వంటి ప్లాట్‌ఫాంల ద్వారా ఫోన్ కాల్ చేస్తారు. సీబీఐ, ఆదాయపన్ను అధికారులు లేదా కస్టమ్స్ ఏజెంట్ల వలె చెలామణి అయ్యే మోసగాళ్లు ఇక్కడ వ్యక్తులకు ఫోన్ చేసి బెదిరింపులకు దిగుతారు. మీరు లేదా మీ కుటుంబ సభ్యుల్లో ఒకరు మనీలాండరింగ్, పన్ను ఎగవేత లేదా మాదకద్రవ్యాల/మానవ అక్రమ రవాణా వంటి తీవ్రమైన నేరంలో పాలుపంచుకున్నారంటూ లేదా ఇందులో మీ పేరు/అడ్రస్ ఉందంటూ చెబుతారు. మీ ఆధార్ కార్డు/పాన్ ద్వారా అక్రమ లావాదేవీలు జరిగాయని నేర అభియోగిస్తారు. ఈ కేసులో డిజిటల్ అరెస్ట్ అయ్యారంటూ బెదిరిస్తూ, వ్యక్తిగత బ్యాంకు సమాచారం లేదా పెద్ద మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తారు.

## పార్లమెంట్ సమావేశాలు కుదించడంపై ప్రతిపక్షాల ఆగ్రహం

వారిలో కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. పార్లమెంటరీ విధానాలను అనుసరించాల్సిన అవసరం లేదని వారి అభిప్రాయంగా కనిపిస్తోందని అన్నారు.కేవలం 15 రోజులలో 13 బిల్లులు తీసుకురావాలని చూస్తున్నారని, అంటే వీటిపై సరైన చర్చ జరగాలని వారు కోరుకోవడం లేదని అన్నారు. నిరసనల మధ్య ఈ బిల్లులను ఆమోదించాలని చూస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుత్ కూడా శీతాకాల సమావేశాలను కుదించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పక్షం పార్లమెంటులో చర్చను అణచివేయాలని చూస్తోందని విమర్శించారు. పార్లమెంటు సమావేశాలు ప్రజల కోసం నిర్వహిస్తారని, ప్రతిపక్షాలు ప్రజల తరఫున గళం విప్పడానికి అవకాశం ఉండాలని అన్నారు.

పార్లమెంటులో ప్రజా సమస్యలను ప్రస్తావించడానికి, ప్రశ్నించడానికి ప్రతిపక్షానికి లోక్ సభ స్పీకర్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, ఎన్డీయే ప్రభుత్వం అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతిపక్షాలను నిలువరించడం ద్వారా సభను అడ్డుకునే ప్రయత్నాలు చేయవద్దని కోరారు. ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం సభలో చర్చకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.శీతాకాల సమావేశాలను కుదించడం చూస్తుంటే ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకున్నట్లుగా కనిపిస్తోందని కాంగ్రెస్ ఎంపీ శుఖ్‌దేవ్ భగత్ అన్నారు. జవాబుదారీతనం లేకుండా ప్రభుత్వం ప్రవర్తిస్తోందని మండిపడ్డారు.

పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. 15 రోజుల పాటు సాగనున్న ఈ సమావేశాలు డిసెంబర్ 19న ముగియనున్నాయి. దేశ చరిత్రలోనే ఈ అతితక్కువ సమయం కొనసాగిన శీతాకాల సమావేశాలుగా ఇవి నిలవనున్నాయి. ప్రధాని మోదీ ప్రభుత్వం 13 బిల్లులను ఆమోదం కోసం జాబితా చేసింది. వీటిలో ఒకటి ఆర్డినెన్స్ స్థానంలో ఉండగా రెండింటిని లోక్‌సభ కమిటీ ఆమోదించింది. ఈసారి సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై పార్లమెంటులో చర్చించాలని మెజార్టీ విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. దిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో దేశ భద్రత, విదేశాంగ విధానం, రైతుల సమస్యలు, దిల్లీలో వాయు కాలుష్యంపైనా చర్చించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఎస్ఐఆర్‌పై చర్చ చేపట్టాల్సిందేనని తృణమూల్ కాంగ్రెస్ కూడా డిమాండ్ చేసింది.%పార్లమెంట్ శీతాకాల సమావేశాల తొలిరోజే లోక్ సభలో వాయిదాల పర్వం మొదలైంది. ఉదయం సభ ప్రారంభంకాగానే ఇటీవల మృతిచెందిన ఐదుగురు మాజీ ఎంపీలకు నివాళులు అర్పించారు. తర్వాత దేశానికి పురస్కారాలు తెచ్చిన మహిళ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. అనంతరం ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ-%వా×=%పై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో మధ్యాహ్నం 12 గంటల వరకూ లోక్‌సభను స్పీకర్ ఓం బిర్లా వాయిదా వేశారు. అనంతరం సభలో పొగాకు, పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకం, మణిపుర్ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్, పాన్‌మసాలా తయారీపై కొత్త సెస్ విధించేలా బిల్లులను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. దీంతో విపక్షాలు ఆందోళన చేపట్టగా సభను మధ్యాహ్నం 2గంటలకు స్పీకర్ వాయిదా వేశారు. అనంతరం సభ ప్రారంభం కాగానే మరోసారి విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. విపక్షాల ఆందోళన మధ్యే మణిపుర్ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. విపక్షాల నిరసనలు కొనసాగడంతో సభను స్పీకర్ మంగళవారానికి వాయిదా వేశారు. అటు రాజ్యసభలోనూ ఎస్ఐఆర్‌పై చర్చ పెట్టాలని విపక్షాలు నిరసనలు తెలిపాయి. ఎస్ఐఆర్‌పై చర్చ పెట్టేందుకు తాము సిద్ధమేనని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. కానీ, తక్షణమే చర్చ పెట్టడం సరికాదన్నారు. చర్చ పెట్టేందుకు తగిన సమయం ఉంటుందని అంతవరకు ఆగాలని విపక్షాలను కోరారు. ఐనప్పటికీ విపక్ష సభ్యులు నిరసనలు కొనసాగించగా రాజ్యసభ సైతం మంగళవారానికి వాయిదా పడింది.

## రైతుబంధు, రుణమాఫీపై కుట్ర: రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ఫైర్

మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తెలంగాణ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతు భరోసా, రుణమాఫీ, పంటల కొనుగోలు వంటి అన్ని అంశాల్లోనూ రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమైందని, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆయన ధ్వజమెత్తారు.

గత అసెంబ్లీ ఎన్నికల ముందు మూడు పంటలకు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు దానిని ఒకే పంటకు కుదించేందుకు కుట్ర చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. సుమారు 70 లక్షల ఎకరాల్లోని దీర్ఘకాలిక పంటలకు నగదు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. సోయా, మక్క పంటలను కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు వేస్తామని చెప్పి, 48 రోజులు గడిచినా రైతుల ఖాతాల్లో జమ చేయలేదని విమర్శించారు. గత యాసంగికి సంబంధించిన రూ.1,150 కోట్ల సన్న వడ్ల బోనస్‌ను కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.సంగారెడ్డి జిల్లాపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను ఈ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. ఈ ప్రాజెక్టుల పనులు వెంటనే ప్రారంభించకపోతే, త్వరలోనే తాను పాదయాత్ర చేపడతానని హెచ్చరించారు. నారాయణఖేడ్‌లో 8 కొత్త చెరువులకు భూసేకరణ పూర్తయినా పనులు మొదలుపెట్టలేదని, దీనిపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమాధానం చెప్పాలని కోరారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అనంతసాగర్, సిర్గాపూర్‌లలో జరిగిన మల్లన్న జాతర ఉత్సవాల్లో పాల్గొన్న సందర్భంగా హరీశ్‌రావు ఈ వ్యాఖ్యలు చేశారు.

## మరో కేసులో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు జైలు శిక్ష

బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాకు మరో అవినీతి కేసులో ఎదురుదెబ్బ తగిలింది. పూర్బాచల్ న్యూ టౌన్ ప్రాజెక్టులో భూముల కేటాయింపులో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఢాకాలోని ప్రత్యేక కోర్టు ఆమెకు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. సోమవారం ఈ సంచలన తీర్పును వెలువరించింది.ఇదే కేసులో హసీనా సోదరి షేక్ రెహానాకు ఏడేళ్లు, ఆమె మేనకోడలు, బ్రిటిష్ ఎంపీ తులిప్ సిద్ధిఖీకి రెండేళ్ల జైలు శిక్షను కోర్టు ఖరారు చేసింది. ఢాకా స్పెషల్ జడ్జి కోర్టు-4 న్యాయమూర్తి ఎండీ రబియుల్ ఆలం ఈ తీర్పును ప్రకటించారు. నిందితులు ముగ్గురూ కోర్టుకు హాజరు కాలేదు. కేసులో మరో 14 మంది నిందితులకు కూడా తలా ఐదేళ్ల జైలు శిక్ష పడింది.

## ఓటమిని ఒప్పుకొనే మనసు విపక్షానికి లేదు- చట్టసభల్లో డ్రామాలొద్దు : ప్రధాని మోదీ

విమర్శలు చేశాయని, పార్లమెంటు సెషన్‌లో వాళ్ల నినాదాలకు కాకుండా విధాన రూపకల్పనకే ప్రాధాన్యత ఉంటుందని మోదీ తేల్చి చెప్పారు.

**ఓటమిపై ఫ్రస్ట్రేషన్‌ను, గెలుపుపై అహంభావాన్ని ప్రదర్శించొద్దు**

'దేశ ప్రజలకు ఉపయోగపడే ప్రయోజనకర చర్చకు తావు ఇచ్చేలా వ్యవహరించాలని నేను విపక్ష పార్టీలను కోరుతున్నాను. రాజకీయాల్లో నెగెటివిటీ పనిచేసే అవకాశాలు ఉంటాయి. కానీ అంతిమంగా దేశ నిర్మాణం కోసం పాజిటివ్ థింకింగ్ అవసరం. నెగెటివిటీని పక్కన పెట్టి, దేశ నిర్మాణంపై శ్రద్ధ పెట్టాలి.

సరైన, సముచితమైన, సందర్భోచిత అంశాలనే పార్లమెంటు సెషన్‌లో విపక్షాలు ప్రస్తావించాలి. బిహార్ ఎన్నికల్లో ఓటమితో అలుముకున్న ఫ్రస్ట్రేషన్‌ను బయటపెట్టే యుద్ధ భూమిగానో, గెలుపుతో ఏర్పడిన అహంభావాన్ని ప్రదర్శించే వేదికగానో పార్లమెంటును మార్చొద్దు. బిహార్ ఎన్నికలు జరిగి చాలా రోజులైనా, కొన్ని పార్టీలు ఇంకా ఆ ఎఫెక్ట్ నుంచి బయటికి వచ్చినట్టు కనిపించడం లేదు' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు

**'రాజకీయ వైరుధ్యాలను పక్కనపెట్టి, నిర్మాణాత్మక చర్చ జరపాలి'**

'భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో అధికార, విపక్షాలు కీలక పాత్ర పోషించాలి. రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలు అందరూ రాజకీయ వైరుధ్యాలను పక్కనపెట్టి, నిర్మాణాత్మక చర్చ జరపాలి. వికసిత భారత్ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం కొత్త ఎత్తులను చూస్తోంది. వికసిత భారత్ సాకారానికి విపక్షాలు చేయూత ఇవ్వాలి. జాతీయ స్థాయి అంశాలు, చట్టసభల ప్రధాన వ్యవహారాలు, ఆర్థిక విధానాల రూపకల్పనపై జరిగే చర్చల్లో భాగం కావాలి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**పార్లమెంటులో అంశాలను లేవనెత్తడం డ్రామా కాదు : ప్రియాంకా గాంధీ**

డ్రామాలొద్దు, డెలివరీ కావాలంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ మండిపడ్డారు. పార్లమెంటులో వివిధ రకాల అంశాలను విపక్షాలు లేవనెత్తడం, వాటిపై చర్చలు జరపడం డ్రామా కాదని, అది ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరులో ఒక భాగమన్నారు.

ప్రజలకు అవసరమైన, ప్రజలకు సంబంధించిన అంశాలపై పార్లమెంటులో చర్చించకపోవడమే ఒక డ్రామా అని ప్రియాంక కామెంట్ చేశారు.

ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్), తీవ్ర వాయు కాలుష్యం వంటి వాటిపై పార్లమెంటులో తప్పకుండా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇవన్నీ అత్యవసరంగా పార్లమెంటులో చర్చించాల్సిన అంశాలని పేర్కొన్నారు.

## పాలమూరులో తట్ట మన్ను తీయలే చూసుకోని మర్వ ..

## చెప్పుకుని ఏడ్వ అన్నట్లుంది పాలమూరు పరిస్థితి




తొలి సమయం, వనపర్తి, డిసెంబర్ 01 పాలమూరు బిడ్డనని చెప్పుకోవడం తప్ప రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా చేసింది ఏం లేదు మాటలు కోటలు దాటుతున్నాయి తప్ప ఒక్క పని కూడా చేసింది లేదుశంకుస్థాపనలు తప్ప రెండేళ్లలో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఒక్క ఇటుక కూడా వేయలేదు కేసీఆర్ హయాంలో చేసిన అప్పుల గురించి అబద్ధాలు చెప్పడానికి కొంచెం అయినా సిగ్గు ఉండాలి. పదేళ్లలో కేసీఆర్ హయాంలో చేసిన అప్పు కేవలం రూ.3.48 లక్షల కోట్లు .. చేసిన అభివృద్ధి, గణాంకాలు కండ్ల ముందు ఉన్నాయి కేవలం రెండేళ్లలో కార్పోరేషన్ రుణాలు కాకుండానే రూ.2.50 లక్షల కోట్లు అప్పుచేశారు.

సంక్షేమ పథకాలు ఎగ్గొట్టారు .. అభివృద్ధి పనులు పక్కనపెట్టారు రైతులను గాలికి, పంటలను వాటి కర్మానికి వదిలేశారు

బోనస్ అని బోగస్ మాటలు చెప్పారు .. బ్రోకర్ల అవతారం ఎత్తారు.తెలంగాణ రైజింగ్ అంటూ అప్పులు తెస్తుండడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లింది

కరోనా కష్టకాలం లోనూ తెలంగాణ రెవెన్యూ 25 శాతం వరకు పెరిగింది కాంగ్రెస్ పాలన పుణ్యాన ఈ ఏడాది - 0.76 % శాతానికి పడిపోయింది

అడ్డగోలు అప్పులు చేసి అభివృద్ధిని తిరోగమనం వైపు నడిపిస్తూ రైజింగ్ అంటూ పొంకనాలు కొట్టడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిదర్శనం కూట్ల రాయి తీయలేనోడు .. ఏట్ల రాయి తీస్తా అన్నాడట .. కొడంగల్ సభలో రేవంత్ 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అని చెప్పడం హాస్యాస్పదం పంచాయతీలను రెండేళ్ల పాలనతో భ్రష్టు పట్టించిన రేవంత్ అభివృద్ధి గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది

విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు పాలమూరు ప్రాజెక్టులను గాలికి వదిలేశారు

రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తి చేసి సాగునీళు

ఇవ్వాలిమక్తల్ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

## నర్సింహులపేట సర్పంజ్ అభ్యర్థి గా నకిరకంటి శివప్రసాద్

## రెండవ రోజు నామినేషన్ వేసిన శివ



తొలి సమయం నర్సింహులపేట డిసెంబర్ 1 : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా 2అండ్ పేస్ నామినేషన్ల ప్రక్రియ ఆరంభంమైంది ..సోమవారం నర్సింహులపేట మండల కేంద్రంలోని, నర్సింహులపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా బీఆర్ఎస్ యువ నాయకులు ,సౌమ్యుడు నకిరకంటి శివప్రసాద్ మధ్యాహ్నం 12.00%జూఎ% కి నామినేషన్ దాఖలు చేశారు.శివ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామన్నీ అభివృద్ధి చేసి ,గ్రామంలో విదిలెట్లు, సైడ్ కాలువలు. లైబ్రరీ ,ఉండేలా చూస్తాను అన్నారు.. నాలాంటి యువకునికి అవకాశం ఇస్తే ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారం చేస్తాను అన్నారు.. ఈ యొక్క నామినేషన్ ప్రక్రియలో మాజీ సర్పంచ్ కలసాని దామోదర రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నరు, ఈ నామినేషన్ ప్రక్రియలో 4వ వార్డు అభ్యర్థి గుమ్మడవెల్లి విజయ,. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్, మాజీ సర్పంచ్ బండ బిక్షం రెడ్డి ,%ఎం% ఖాజా మియా, మంద వెంకన్న, గుర్రం కంట్లం, నర్సింహా రెడ్డి, వివిధ బీఆర్ఎస్ నాయకులు నామినేషన్ దాఖలో పాల్గొన్నారు..

## అవన్నీ అసత్య ప్రచారాలే- పాక్‌కు

## గగనతల అనుమతులు ఇచ్చాం : భారత్

: దిత్వా తుపానుతో దెబ్బతిన్న శ్రీలంకకు సాయం చేసేందుకు గగనతల అనుమతి కోరినప్పటికీ, అనుమతించలేదని పాక్ మీడియా చేస్తున్న ప్రచారంపై భారత్ స్పందించింది. అవన్నీ అసత్య ప్రచారాలే అంటూ ఆ వ్యాఖ్యలను తోసిపుచ్చింది. పాక్ విమానాలకు అనుమతి ఇచ్చినట్లు పేర్కొంది.భారత్ గగనతంలో ప్రయాణించేందుకు సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు పాక్ సంప్రదించిందని అధికారులు పేర్కొన్నారు. సాయంత్రం 4:30 గంటలకు భారత్ అనుమతి ఇచ్చినట్లు అధికారిక మార్గాల ద్వారా ఈ సమాచారాన్ని చేరవేసినట్లు తెలిపారు. శ్రీలంకకు మానవతా సహాయం అందించాలనే దృక్పథంతోనే అనుమతులు ఇచ్చినట్లు భారత్ స్పష్టం చేసిందని చెప్పారు. అయితే భారత్ గగనతలంతో ప్రయాణించేందుకు అనుమతులు ఇవ్వలేదని కొన్ని పాకిస్థాన్ మీడియా సంస్థలు ప్రచారాన్ని మొదలుపెట్టాయి.

ఈ విషయంపై స్పందించిన భారత అధికారులు ఇది అసత్య ప్రచారమని వెల్లడించారు. ఈ ప్రచారంలో వాస్తవం లేదని, తప్పుదారి పట్టించే వార్తలు అని పేర్కొన్నారు. ఈ విషయంలో పాకిస్థాన్ మీడియా దుష్ప్రచారం చేస్తోందని, ఇవి నకిలీ వార్తలని సంబంధిత అధికారి వెల్లడించారు. గగనతల సంబంధిత నిర్ణయాలకు సంబంధించి భారత్ ప్రామాణిక కార్యచరణ, సాంకేతిక, భద్రతా అంచనాలను పరిగణనలోకి తీసుకుంటుందని పేర్కొన్నారు. రాజకీయ కోణంలో అనుమతుల నిరాకరణ ఉండదని తెలిపారు. పాక్ విమానాలు భారత గగనతలం మీదుగా ప్రయాణించేందుకు వీలు లేనప్పటికీ పూర్తి మానవతా కోణంలో ఆలోచించి అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. పాక్ మీడియా నివేదికలు పూర్తిగా తప్పుఅని, బాధ్యత రాహిత్యమైనవని అధికారులు వివరించారు.మరోవైపు దిత్వా తుపానుతో విలవిలలాడిన శ్రీలంకకు అన్ని విధాల సహాయమందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఈ మేరకు శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిశనాయకేతో ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. తుపాను ధాటికి సంభవించిన వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి, మోదీ సంతాపం తెలిపారు. ఈ కష్ట సమయంలో భారతీయులు శ్రీలంకకు మద్దతుగా ఉంటారని ప్రధాని తెలియజేశారు. వరదలతో ప్రభావితమైన వారికి పునరావాసం, నిత్యవసరాలు వంటివి సమకూర్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని మోదీ, దిశనాయకేకు భరోసా ఇచ్చారు. మహాసాగర్ విజన్ కింద పౌర సేవలు సహా ఇతర వ్యవస్థలను పునరుద్ధరిస్తామని తెలిపారు.

# మతమంతా గతం... సామరస్యమే అభిమతం

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు**

**జర్నలిస్ట్ కేపీ ఆధ్వర్యంలో అయ్యప్ప**

**స్వాములకు అన్నవితరణ**

**అయ్యప్ప స్వామికి వైభవంగా పూజలు, నైవేద్యం**

**ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే బక్కని**

**నర్సింహులు, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గునూరు**

**విశ్వం, ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్**

**కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు, మిత్రులు**







**తొలిసమయం, షాద్ నగర్, డిసెంబర్ 01 :** మతమంతా గతం కావాలి.. సామరస్యమే ప్రతి ఒక్కరి అభిమానం కావాలి.. మతాలు వేరైనా దైవం ఒక్కటే.. భాష ఏదైనా సారాంశం ఒక్కటే.. అని మాజీ ఎమ్మెల్యే, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని అయ్యప్ప గీతా మందిరంలో జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ) ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్న వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, ప్రముఖ న్యాయవాది కంచి రాజగోపాల్, యువ నాయకుడు మురళీమోహన్ (అప్పి), స్థానిక జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే బక్కని మాట్లాడుతూ మనిషికి ఏ దానం కూడా సంతృప్తిని ఇవ్వదని, అన్నదానం ఒక్కటే సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. మతాలకు అతీతంగా జర్నలిస్ట్ కెపి చేస్తున్న ఈ సేవ అమూల్యమైనదని ఆయన పేర్కొన్నారు. మతాలు, కులాలు మనిషి తనను తాను క్రమశిక్షణలో పెట్టుకోవడానికి పుట్టాయి తప్ప మనుషులను విడదీసేందుకు కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అయ్యప్ప స్వాముల సేవలో పాల్గొనే అవకాశం వచ్చినందుకు సంతృప్తిగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రెటికల్ నందీశ్వర్ కోశాధికారి దాస కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్యే తో ప్రత్యేక పూజలు చేయించి అనంతరం శాలువాతో సత్కరించారు. భగవద్గీతను కానుకగా అందించారు. అదేవిధంగా మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, ప్రభుత్వ న్యాయవాది కంచి రాజగోపాల్, సీనియర్ జర్నలిస్టులు లక్కాకుల రమేష్ కుమార్, శ్రీశైలం, నరసింహ రెడ్డి, రాకేష్, సాయినాథ్ రెడ్డి, కృష్ణ, మహేష్, శంకర్, ఎస్బి బాలు, రవితేజ, షకీల్, రియాజ్, బూర్గుల రమేష్, ప్రవీణ్ యాదవ్, తదితరులు హాజరయ్యారు.

**వైభవంగా పూజలు..**

జర్నలిస్ట్ కేపీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నైవేద్యం అందించారు. స్వాములు రెటికల్ నందీశ్వర్ స్వామి , ప్రతాప్ రెడ్డి చింటూ స్వామి, రాజా వరప్రసాద్ స్వామి, మల్చాలం మురళీల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు నైవేద్యం సమర్పించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు కేపీ మాట్లాడుతూ గతంలో నందిగామ అయ్యప్ప స్వామి ఆలయంలో అన్న వితరణ కార్యక్రమంలో పాలుపంచుకున్నానని, ప్రస్తుతం నందీశ్వర స్వామి సూచన మేరకు ఈ ఆలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని పేర్కొన్నారు. దైవ సేవలో నిమగ్నమై ఇలాంటి కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉంటుందని అన్నారు. మతాలు వేరైనా దేవుడు ఒకటేనని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. బిజెపి నేత మల్చలం మురళి స్వామి మాట్లాడుతూ మతాలకు అతీతంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. బీఆర్ఎస్ నేత రాజా వరప్రసాద్ స్వామి మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో మొదటి నుంచి పాలుపంచుకుంటూ సమైక్యతను చాటుతున్న జర్నలిస్ట్ కేపీని అభినందించారు. కెపితో పాటు ఆయన కుటుంబ సభ్యులు శ్యామల, సమీర్, హరీష ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా జర్నలిస్టులు లక్కాకుల రమేష్, రంగనాథ్ , సాక్షి శ్రీశైలం, నరసింహారెడ్డి, బాల రాజేష్, నిఘా కృష్ణ, ప్రవీణ్ యాదవ్, బైరమోని మహేష్, శ్రీశైలం, రాకేష్, సాయినాథ్ రెడ్డి, ఎస్ బి బాలు, షకీల్, రియాజ్, వారణాసి జగన్, ఇంజమూరి వెంకటేష్, బూర్గుల రమేష్ , మల్చలం రమేష్, ఎరుపుల నరసింహ రవితేజ, మిత్ర బృందం మురళీమోహన్ ( అప్పి) తదితరులు పాల్గొన్నారు.


# దిల్లీ పేలుడు కేసు- ప్రధాన నిందితురాలు షాహిన్ ఇంట్లో ఎన్ఐఏ సోదాలు



: దిల్లీ పేలుడు కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ విచారణను వేగవంతం చేసింది. ఫరీదాబాద్ ఉగ్ర కుట్రలో భాగస్వామి అయిన డాక్టర్ షాహిన్‌కు సంబంధించిన వివిధ ప్రదేశాల్లో సోదాలు చేస్తోంది. తాజాగా లఖ్‌నవూలోని షాహిన్ నివాసంపై దాడులు నిర్వహించిన అధికారులు ఆమె కుటుంబసభ్యులను విచారిస్తున్నారు. ఆమె నివాసంలో లభ్యమైన పలు డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఎన్ఐఏ అధికారుల సోదాల నేపథ్యంలో పోలీసులు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఎన్ఐఏ అధికారులు షాహిన్ తండ్రి సయిద్ అన్సారీ, సోదరుడు షోయబ్‌లను ఉదయం కొన్ని గంటల పాటు విచారించారు.ఉగ్రవాద సంబంధిత మనీలాండరింగ్ కేసులో అరెస్టైన అల్‌ఫలా వ్యవస్థాపకుడు జావేద్ సిద్ధిఖీకి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధిస్తున్నట్లు దిల్లీ కోర్టు వెల్లడించింది. అతనిపై ఉన్న మనీలాండరింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతున్నందున్న తమ కస్టడీకి అప్పగించాలని ఈడీ చేసిన అభ్యర్థన మేరకు సిద్ధిఖీకి జ్యుడీషియల్ కస్టడీ విధించింది.

ఉగ్ర మాడ్యూల్‌లో ఉన్న వైద్యులకు అల్-ఫలాతో సంబంధాలు ఉండడం, తప్పుడు అక్రిడిటేషన్ ఆధారంగా యూనివర్సిటీ విద్యార్థుల నుంచి మొత్తం రూ.415 కోట్లు వసూలు చేసినట్లు గుర్తించడంతో ఇటీవల ఎన్ఐఏ అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.ఇరవై రోజుల తర్వాత మళ్లీ ఎన్ఐఏ అధికారులు వచ్చి సోదాలు చేయడంతో మా కుటుంబం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. నా కూతురు అలాంటి పని చేసిందంటే ఇప్పటికీ నమ్మలేకపోతున్నాదిల్లీ బాంబు పేలుళ్ల కేసులో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న డాక్టర్ షాహిన్‌ను ఫరీదాబాద్‌లో అరెస్టు చేశారు. ఆమె డాక్టర్ ముజమ్మిల్ షకీల్‌కు అత్యంత సన్నిహితురాలని, అరెస్టు సమయంలో ఆమె కారు నుంచి ఏకే-47 తుపాకిని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.దిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ ఘటన వెనుక పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న జైష్-ఏ-మహమ్మద్ ఉగ్రవాద సంస్థ ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. 26/11 ముంబై దాడుల తరహాలో దిల్లీలో వరుస పేలుళ్లకు ఈ సంస్థ కుట్ర పన్నినట్లు అధికారుల దర్యాప్తులో వెల్లడైంది. ఉగ్రవాదుల టార్గెట్ లిస్ట్‌లో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆలయం, పలు రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్స్ ఉన్నట్లు తేలింది. వీటిపై దాడులకు సుమారు 200 శక్తివంతమైన ఐఈడీలను తయారు చేసే పనిలో వీరు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇటీవల జమ్మూ-కాశ్మీర్, హరియాణ, ఉత్తర్‌ప్రదేశ్, దిల్లీలో కేంద్ర ఏజెన్సీలు చేపట్టిన ఆపరేషన్‌లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్, సల్ఫర్ లాంటి పేలుడు పదార్థాలను సుమారు 2 వేల 900 కిలోల దాకా స్వాధీనం చేసుకున్నారు.దిల్లీ పేలుడు కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఇందుకోసం 10 మంది సభ్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసింది. జమ్మూకశ్మీర్, దిల్లీ, హరియాణా పోలీసుల నుంచి కేసు డైరీలను తీసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తోంది. నిందితుల కార్యకలాపాలు, వారికి అందిన ఆర్థిక సహకారం గురించి ఆరా తీస్తోంది.

# బైడెన్, హారిస్ అమెరికాను మోసం చేశారు- ఆ దేశాల నుంచి సుదీర్ఘకాలం వలసలు



వైట్‌హౌస్ సమీపంలో జరిగిన కాల్పుల ఘటనతో వలసలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొన్ని దేశాల నుంచి సుదీర్ఘకాలం వలసలు ఆపేస్తున్నట్లు వెల్లడించారు. అమెరికాకు ఇప్పటికే చాలా సమస్యలు ఉన్నాయని, ఇక మరిన్ని వలసలు అవసరం లేదని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ విషయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైటడన్ పాలను తీవ్రంగా విమర్శించారు. జో బైడెన్, మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ దేశాన్ని మోసం చేశారని విమర్శించారు.

'కాల్పులకు పాల్పడిన అఫ్గాన్ పౌరుడు లాంటి వారు దేశంలో ఉన్నారు. సోమాలియన్లు వంటి అనేక మంది కూడా ఉన్నారు. వాళ్లు ఎవరూ దేశంలో ఉండకూడదు. వారిలో చాలా మంది మంది పనికిరాని వారు. అందుకే వాళ్ల అవసరం లేదు. ఆ దేశాలకు ప్రభుత్వం లేదు(సోమాలియా వంటి దేశాలకు ఉద్దేశించి). సైన్యం లేదు, పోలీసులు కూడా లేరు. ఒకరినొకరు చంపుకునే దేశాలు. అలాంటి వారు అమెరికాకు వచ్చి మా దేశాన్ని ఎలా నడపాలో చెప్పడం మేము కోరుకోము. అలాగే 19 కంటే ఎక్కువ దేశాలు ఈ పరిమితుల్లోకి రావచ్చని ఆయన సూచించారు. అవి మంచి దేశాలు కావు, నేరాలతో నిండిన దేశాలు. మాకు అలాంటి వారి అవసరం లేదు' అని ట్రంప్ అన్నారు.తనిఖీలు చేయకుండా దేశంలోకి అనుమతించారు : ట్రంప్ఇక బైడెన్ ప్రభుత్వమే దేశాన్ని చెడగొట్టిందని ట్రంప్ ఆరోపించారు. తనిఖీలు లేని, పూర్తిగా తనిఖీ చేయని వలసదారులను దేశంలోకి అనుమతించి దేశాన్ని మోసం చేశారని తన సొంత సోషల్ మీడియా ట్రూత్‌లో పోస్ట్ చేశారు.'ఆమె మరణానికి బాధ్యత బైడెన్ ప్రభుత్వానిదే'బైడెన్ ప్రభుత్వం అనేక అత్యంత ప్రమాదకర దేశాల నుంచి వచ్చిన వ్యక్తులను సరైన దర్యాప్తు లేకుండా అమెరికాలోకి అనుమతించిందని హోంల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ (డీహెచ్ఎస్) ఆరోపించింది. నేషనల్ గార్డ్స్ పై దాడి చేసిన వ్యక్తి ఎట్టి పరిస్థితుల్లోనూ అమెరికాలో ఉండకూడదని డీహెచ్ఎస్ కార్యదర్శి క్రిస్టి నోయెమ్ పేర్కొంది. ఆ వ్యక్తి అమెరికాలోకి రావడానికి అప్లికేషన్ పెట్టింది బైడెన్ ప్రభుత్వ కాలంలోనే అని తెలిపారు. సారా మరణానికి బాధ్యత పూర్తిగా బైడెన్ ప్రభుత్వానిదేని చెప్పారు. బైడెన్ ప్రభుత్వం అతడితో పాటు మరెంతో మందిని దేశంలోకి అనుమతించడం దేశానికే చేసిన హాని లాంటిదనే అని అన్నారు. వలసదారులను తనిఖీ చేయడానికి ట్రంప్ పరిపాలన విస్తృతమైన చర్యలను అమలు చేసింది.

దిన పత్రిక
తొలి సమయం



# కృష్ణవేణి తీరంలో పవిత్ర క్షేత్రాలు



**పుష్కరాల సమయంలో కృష్ణలో స్నానాదులు, పూజలు, దానధర్మాలు, పితృ దేవతలకు పిండప్రదానాలు, జపాలు చేస్తే పుణ్య ఫలాలు సంప్రాప్తిసాయని పురాణాలు చెబుతున్నాయి. పుష్కరాలలో నదీ స్నానం చేస్తే పన్నెండు సంవత్సరాలపాటు ఆ నదులలో నిత్యం స్నానం చేసినంత పుణ్య ఫలం లభిస్తుందంటారు. అలాగే జన్మజన్మల పాపాలూ నశించి, మోక్షప్రాప్తి కలుగుతుంది. ఏ నదికి పుష్కరాలు వస్తాయో ఆ నదిపేరును మనం స్నానం చేసేటప్పుడు ముమ్మారు మనస్సులో తలచుకున్నా కొంతమేర పుష్కర స్నానఫలితం పొందచ్చునని శాస్త్రవచనం.**

పుష్కర కాలంలో చేసే ఆయా కర్మల వలన శారీరక, మానసిక మలినాలు తొలగి పవిత్రత, ఆధ్యాత్మిక తేజస్సు కలుగుతాయి. బంగారం, వెండి, భూమి, ధనం, గోవులు, ధాన్యం, లవణం, రత్నాలు, అశ్వం, పండ్లు, బెల్లం, వస్త్రాలు, తైలం, కూరగాయలు, తేనె, పీట, అన్నం, పుస్తకం %ా% ఇలా ఎవరి శక్తిని బట్టి వారు ఈ పుష్కర సమయంలో దానం చేస్తే పుణ్య ఫలాలు సిద్ధిస్తాయంటారు. మహారాష్ట్రలోని సహ్యాద్రి పర్వతశ్రేణిలో మహాబలేశ్వరం వద్ద ఉద్భవించిన కృష్ణా నది మహాబలేశ్వర లింగం పైనుంచి ప్రవహించి నదిగా మారింది. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గుండా ప్రవహించి ఆంధ్రప్రదేశ్‌లోని హంసలదీవి మీదుగా ఏటిమొగ, ఎదురుమొండి వద్ద బంగాళాఖాతంలో కలుస్తోంది. తుంగభద్ర, వేణి, మూసీ, దిండి, పాలేరు, మున్నేరు దీనికి ఉప నదులు. వీటిలో తుంగభద్ర, మూసీ నదులు ఇతర జీవ నదులకు మల్లే ప్రఖ్యాతి చెందాయి. కృష్ణానది పుష్కర కాలంలో ఆయా నదిలో స్నానాదికాలు, జప, తపాలతో పాటు ఆయా నదికి సమీపంలో ఉన్న ఆలయాల సందర్శనం ఆధ్యాత్మికానందాన్ని సొంతం చేయడంతో పాటు, మానసికానందన్నిచ్చి, పుణ్య ఫలాలు సొంతమవుతాయని పెద్దలు చెబుతారు. ఆకారణంగా నదికి సమీపంలోనూ, నది ఒడ్డున ఉన్న ఆలయాల సందర్శనం సర్వ విధాల మేలు చేస్తుందని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. మహారాష్ట్ర నుంచి కర్ణాటక లోకి ప్రవేశించిన కృష్ణా నది మహబూబ్ నగర్ జిల్లాకు సమీపంలో మక్తల్ మండలంలో తెలంగాణలోకి ప్రవేశిస్తుంది.

### దత్తాత్రేయ స్వామి దేవాలయం వల్లభాపురం(మక్తల్ )

మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ మండల కేంద్రంలో గల వల్లభాపురం గ్రామంలో వెలసిన మహిమాన్వితమైన దత్తాత్రేయ క్షేత్రం శ్రీపాద శ్రీవల్లభ స్వామి దేవాలయం . దత్తాత్రేయ స్వామి మొదటి అవతారమైన శ్రీపాద శ్రీవల్లభ స్వామి వెలసిన క్షేత్రమిది. శ్రీపాద శ్రీవల్లభ స్వామి జన్మ స్థలం పిఠాపురం అయితే తన తపస్సు, ధ్యానం అన్ని కురవాపురం లోనే జరిగాయని పురాణాల ద్వారా అవగతమవుతోంది. వల్లభాపురం తెలంగాణా, కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న మహిమాన్విత దత్త క్షేత్రం. కృష్ణా నదికి ఇవతలి వైపు వల్లభాపురం ఉండగా, అవతలి వైపు కురువాపురం ఉంటుంది.

కృష్ణా నది సమీపంలో వెలసిన మహిమాన్విత దత్త పీఠమిది. శ్రీపాద శ్రీవల్లభ స్వామి దేశమంతా తిరుగుతూ, ఈ క్షేత్రానికి వచ్చి కొన్ని రోజులు ఇక్కడ నివాసముండి భక్తుల కష్టాలు తీర్చాడట. కష్టాలు, కలతలతో బాధపడేవారు, దుష్ట శక్తుల బారి నించి విముక్తి కోరుకునేవారు ఇక్కడ స్వామిని పూజిస్తే కోరికలు నెరవేరుతాయని స్థల పురాణం చెబుతోంది.

కురుపురం, కురువాపురం, కురుంగడ్డ తదితర పేర్లతో పిలుచుకునే శ్రీపాద శ్రీవల్లభ క్షేత్రం తెలంగాణ కర్ణాటక సరిహద్దులో ఉంది. మక్తల్ నుంచి అనుగొండ వెళ్ళే బస్సులో పంచదేవ్ పహాడ్ గ్రామాన్ని చేరుకుని అక్కడ నుంచి సమీపంలోనే ఉన్న కురుపురం చేరుకోవచ్చు. కురుపురం ఒక ద్వీపంలో ఉంది. చుట్టూ కృష్ణా నది. ఈ నది దాటితే స్వామి వారి ఆలయం ఉంది. శ్రీపాద శ్రీవల్లభులు చాలా సంవత్సరాలు కురుపురంలో తపస్సు చేశారు. శ్రీపాద శ్రీ వల్లభ స్వామి తపస్సు చేసిన ఈ ప్రాంతంలో ఒక చిన్న ఆలయం ఉంది. సమీపంలోనే వాసుదేవానంద సరస్వతి స్వామి వారు తపస్సు చేసిన గుహ, శివాలయం దర్శించుకోవచ్చు. కురు మహారాజుకు జ్ఞాన సిద్ధి కలిగిన ప్రదేశం కాబట్టి కురుపురమనే పేరు వచ్చింది. దీనికి సమీపంలోనే పంచదేవ పహాడ్ ఉంది. మక్తల్ మండలంలో ఉన్న ఈ క్షేత్రంలో పాండురంగ స్వామి, శ్రీలక్ష్మీనరసింహ స్వామి, ఆంజనేయ స్వామి, రాఘవేంద్ర స్వామి, వినాయకునితో పాటు అనఘ దత్త దేవాలయాలు ఒకే చోట దర్శనమిస్తాయి.


### ఆంజనేయ స్వామి ఆలయం, బీచుపల్లి

మహబూబ్ నగర్ జిల్లా ఇటిక్యాల మండలం కృష్ణా నది ఒడ్డున బీచుపల్లి గ్రామంలో వెలసిన మహిమాన్విత ఆలయమిది. పదహారవ శతాబ్దానికి చెందిన ఈ ఆలయం, తొమ్మిదవ శతాబ్దానికి చెందిన చోళ రాజ్యంలో ప్రాచుర్యం పొందిందని ఇక్కడి చారిత్రక ఆధారాల ద్వారా అవగతమవుతోంది. ఇక్కడ స్వామిని బీచుపల్లిరాయుడని భక్తులు భక్తితో పిలుచుకుంటారు. ఇక్కడ ఈ ఆలయంలో స్వామివారి మొదటి పూజను బోయవారు చేయడం ఈ ఆలయం విశేషంగా చెబుతారు. స్వామి వారి ఆదేశం మేరకు ఈ సంప్రదాయం ఇలా కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఇక్కడ స్వామివారిని వ్యాస రాయల వారు ప్రతిష్ఠించినట్లు ఇక్కడి స్థల పురాణాలు చెబుతున్నాయి. అలాగే రెండు శతాబ్దాల క్రితం గద్వాల రాజులు ఈ ఆలయాన్ని పునర్నిర్మించినట్లు చారిత్రక ఆధారాల ద్వారా అవగతమవుతోంది. గర్భాలయంలో స్వామివారి మూర్తితోపాటు ఎడమ వైపున మహేశ్వర లింగం, కుడివైపున సీతా లక్ష్మణ సహిత శ్రీరాముడు కొలువుదీరి ఉన్నారు.

### సోమేశ్వర స్వామి ఆలయం, సోమశిల:

మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ గ్రామానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న సోమశిలలో సోమేశ్వర స్వామి ఆలయం ఉంది. ప్రశాంతమైన వాతావరణం, ప్రకృతి అందాల నేపథ్యంగా అలరారుతున్న ఈ దివ్యాలయం ప్రాంగణంలోని కృష్ణా నదిలో పుష్కర స్నానాదికాలు చేస్తే విశేష పుణ్యఫలాలు సొంతమవుతాయని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. సోమశిలలోని శ్రీలలితా









సోమేశ్వర స్వామి దేవాలయాన్ని ఏడవ శతాబ్దంలో నిర్మించినట్లు చెబుతారు. శ్రీశైలం ప్రాజెక్టు వల్ల ఈ ఆలయం నదిలో మునిగిపోకుండా గట్టున ఆలయాన్ని తిరిగి పునర్నిర్మించారు. ఈ ఆలయం పదిహేను ఆలయాల సముదాయంగా విరాజిల్లుతోంది. జ్యోతిర్లింగాలుగా ప్రసిద్ధమైన ద్వాదశ లింగాల ప్రతిరూపాలను ఒకే చోట ఆలయంలో ప్రతిష్టించారు. ఈ ఆలయాలలోని అన్ని గర్భగుడుల లలాట బింబంగా గజలక్ష్మి ఉండడం ఈ ఆలయ విశేషంగా చెబుతారు. ఆలయం ముందు భాగంలో రెండు శాసనాలున్నాయి. కళ్యాణి చాళుక్య చక్రవర్తి త్రైలోక్య మల్ల ఒకటవ సోమేశ్వరుని పాలన కాలంలో, కాకతీయ మహారాజు రెండో ప్రతాప రుద్రుని కాలంలోనూ ఈ శాసనాలు వేసినట్లు ఇక్కడి ఆధారాల ద్వారా అవగతమవుతోంది.

### అలంపురం ఆలయాలు

అలంపురం సమీపంలో కృష్ణా, తుంగభద్ర నదులు సంగమించడం వల్ల ఈ ప్రాంతాన్ని దక్షిణకాశిగా అభివర్ణిస్తూ ఉంటారు. మహబూబ్‌నగర్‌కి 90 కిలోమీటర్ల దూరంలోనూ, హైదరాబాద్‌కి 200 కిలో మీటర్ల దూరంలోనూ నెలకొని ఉన్న అలంపురం అష్టాదశ శక్తి పీఠాల్లో ఐదవది. అలాగే, ఈ క్షేత్రంలో నవ బ్రహ్మలు కొలువై ఉన్నారు. క్రీస్తు శకం ఏడవ శతాబ్దంలో బాదామీ చాళుక్యులు ఈ ఆలయాలను నిర్మించారు. అలంపురం చుట్టూ నల్లమల అడవులు వ్యాపించి ఉన్నాయి. తుంగభద్ర నది ఎడమ గట్టున అలంపురం ఆలయం ఉంది. శాతవాహన, బాదామీ చాళుక్యులు, కాకతీయులు, విజయనగర సామ్రాజ్యాధిపతులు, గోల్కొండకి చెందిన కుతుబ్ షాహీ ల కాలంలో ఈ ఆలయం అభివృద్ధి చెందింది. జోగులాంబ, బ్రహ్మేశ్వరస్వామి వార్ల ఆలయాలు చారిత్రక ప్రసిద్ధి చెందినవి. అలంపురాన్ని పూర్వం హలంపురంగానూ, హటాంపురంగానూ వ్యవహరించేవారని క్రీస్తు శకం 1101 సంవత్సరం నాటి శాసనం తెలియజేస్తోంది. ఈ శాసనం పశ్చిమ చాళుక్య రాజు త్రిభువనమల్ల విక్రమాదిత్య-4 కాలం నాటిది. జోగుళాంబ ఆలయం అలంపురంలో ఆగ్నేయ దిశగా నెలకొని ఉంది. ఈ ఆలయాన్ని 14వ శతాబ్దంలో బహమనీ సుల్తానులు ధ్వంసం చేయగా, జోగులాంబ, చండి, ముండి విగ్రహాలను బ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో భద్రపర్చారు. కొద్ది సంవత్సరాల క్రితం జోగులాంబ ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు. సతీదేవికి చెందిన పై దవడ పంటితో సహా ఇక్కడ పడినట్టు పురాణకథనం. అమ్మవారు ఉగ్రరూపంతో దర్శనమిస్తారు. మొదట అమ్మవారి విగ్రహం ఇక్కడున్న బాల బ్రహ్మేశ్వరాలయంలో ఉండేది. 2008లో అమ్మవారికి ప్రత్యేకంగా ఆలయాన్ని నిర్మించి, తిరిగి ప్రతిష్టించారు. అలంపూర్‌కు ఈశాన్యంలో కృష్ణా, తుంగభద్ర నదుల సంగమ ప్రాంతంలో కూడవెల్లి అనే గ్రామంలో సంగమేశ్వరాలయం ఉండేది. ఈ గ్రామం, ఆలయం శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురికావడంతో ఇక్కడి సంగమేశ్వరాలయాన్ని తరలించి అలంపూర్‌లో పునర్నిర్మించారు. ఈ ఆలయ శిల్పసంపద ఆకట్టుకుంటుంది. ఈ దేవాలయం కూడా చాళుక్యుల నిర్మాణ శైలిలోనిదే. అలాగే, అలంపురం సమీపంలోని పాపనాశంలో ఇరవై దేవాలయాలు ఒకేచోట ఉండటం వల్ల అలంపురం ఆలయాల పట్టణంగా కూడా ప్రసిద్ధి చెందింది. ఏడవ శతాబ్ది నుంచి 17వ శతాబ్ది వరకూ దక్షిణాపథాన్ని పరిపాలించిన రాజవంశీయుల శాసనాలు ఇక్కడ ఉన్నాయి. ప్రాచీన శిల్పకళకు కాణాచి అయిన ఈ ఆలయం అడుగడుగునా విజ్ఞాన విశేషాలకు ఆలవాలంగా ఉంది. వైదిక మతానికి చెందిన ఆలయాలు, జైన, బౌద్ధుల కాలం నాటి శిల్పనిర్మాణాలు ఇక్కడ ఎన్నో దర్శనమిస్తాయి.ఈ ఆలయం మహాద్వారాన్ని రాష్ట్ర కూటుల హయాంలో నిర్మించినట్టు చారిత్రక కథనం. కాకతీయుల కాలంలో ఇక్కడ మండపాలను నిర్మించారు. శ్రీకృష్ణ దేవరాయలు రాయచూర్ నుంచి ఈ ఆలయానికి వచ్చి అనేక మాన్యాలిచ్చినట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి.

### శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, మట్టంపల్లి, నల్గొండ జిల్లా

నల్గొండ జిల్లా హుజూర్‌నగర్ సమీపంలోని మట్టంపల్లి గ్రామంలో కృష్ణా నదీ తీరాన శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్నాడు. తెలుగునాట పంచ నారసింహ క్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచిన పుణ్య క్షేత్రమే మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం. ఈ ఆలయానికి దాదాపు వెయ్యేళ్లకు పైగా చరిత్ర ఉంది. మట్టపల్లిలో వెలసిన స్వామి కొన్నాళ్లు ఎవరికీ కనిపించకుండా గుహలో దాగి ఉండేవాడట. ఇదే గుహలో భరద్వాజ మహర్షి తపస్సు చేయడంతో ప్రత్యక్షమైన స్వామి ఇక్కడే వెలిశాడని, ఒక్క భరద్వాజ మహర్షి మాత్రమే అప్పట్లో స్వామివారిని ఆరాధించుకునేవారని ప్రతీతి. ఈ ఆలయంలో దేవనాగరి లిపిలో ఉన్న శిలాశాసనం ఆధారంగా ఈ ఆలయం 1100 సంవత్సరాల కిందటిదని తెలుస్తోంది. కొండ మీద స్వామి స్వయంభువుగా వెలిశాడు. ఇక్కడ స్వామితో పాటే ఒక దక్షిణావృత శంఖం కూడా ఆవిర్భవించింది. గుంటూరు జిల్లాలోని తంగెడ గ్రామానికి చెందిన మాచిరెడ్డి అనే భక్తుడికి స్వామి కలలో కనిపించి, తాను ఇక్కడ కొండగుహలో వెలిశానని, తనను వెలికితీసి, పునఃప్రతిష్ఠించమని ఆదేశించాడట. ఆ భక్తుడు గుహలోనున్న స్వామి విగ్రహాన్ని వెలికితీసి, ఆలయం నిర్మించినట్లు ఇక్కడి స్థలపురాణాలు చెబుతున్నాయి. నాటి నుంచి ఈ ఆలయంలో రాజ్యలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామిని భక్తులు పూజించడం మొదలైంది. ఈ ఆలయంలో స్వామివారికి ప్రీతిపాత్రమైన ఆరె ఆకులను దండలుగా చేసి అలంకరిస్తారు. పశ్చిమాభిముఖంగా ఉన్న స్వామివారి గుహాలయానికి ఆనుకుని గోదాదేవి ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం, నాగేశ్వర ఆలయం తదితర ఆలయాలు ఉన్నాయి. ఈ క్షేత్రానికి యమమోహిత క్షేత్రమని కూడా పేరుంది. యమధర్మరాజు స్వయంగా ఈ ఆలయంలో స్వామి వారి చుట్టూ ప్రదక్షిణలు చేయడం వల్ల దీనికాపేరు వచ్చిందంటారు.

హైద్రాబాద్ నుంచి వచ్చే భక్తులు రోడ్డు మార్గంలో కోదాడ వరకు వచ్చి అక్కడ నుంచి ఈ క్షేత్రానికి చేరుకోవచ్చు. అలాగే మిర్యాలగూడ మీదుగా కూడా ఇక్కడకు చేరుకోవచ్చు.

### శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయం, దామెరచర్ల

నల్గొండ జిల్లా దామెరచర్ల మండలంలో విష్ణుపురానికి సమీపంలో కృష్ణా, మూసీ నదుల సంగమ క్షేత్రంలో వెలసిన పుణ్య క్షేత్రమిది. ఇదో ప్రాచీన మహానగరం. 11,12 శతాబ్దాల కాలంలో ఈ క్షేత్రం గొప్ప ఓడరేవుగా ఉండేదని, వోడపల్లి కాలక్రమంలో వాడపల్లిగా, వజీరాబాద్ గా మారిందని చెబుతారు. అలాగే ఈ ప్రాంతాన్ని పూర్వం బదరికారణ్యం అని పిలిచేవారు. ఆరు వేల సంవత్సరాలకు పూర్వం అగస్త్య మహాముని, తన ధర్మపత్ని లోపాముద్రతో శివకేశవులను తన పూజా కావిడిలో ఉంచుకుని, వారిని ప్రతిష్టించే పవిత్ర ప్రదేశం కొరకు ముల్లోకాలు తిరుగుతూ భూలోకం చేరారట. ఉత్తరకాశీకి వెళ్ళే క్రమంలో ఈ బదరికారణ్యాన్ని చేరుకున్నారట. ఈ పవిత్ర క్షేత్రంలోకి రాగానే నరసింహ స్వామి తానా ప్రదేశంలోనే ఉండ దలచినట్లు ఆకాశవాణి వినిపించిందట. అంతట ఆ ముని దంపతులు శ్రీ లక్ష్మీసమేతునిగా నరసింహుని ప్రతిష్ఠించి ఈ క్షేత్ర పవిత్రతను ఇనుమడింప చేశాడని ఇక్కడి స్థల పురాణాల ద్వారా అవగతమవుతోంది. మరో కథనం మేరకు వ్యాస భగవానుడి కోరిక మేరకు లక్ష్మీనరసింహ స్వామి ఈ క్షేత్రంలో కొలువుదీరినట్లు చెబుతారు. ఈ ఆలయం దక్షిణ ముఖంగా ఉంటుంది. విష్ణుకుండినులు, చాళుక్యులు, కుందూరు చోళులు, రేచర్ల పద్మ నాయకులు, రెడ్డి రాజులు ఈ ప్రాంతాన్ని పాలించినట్లు తెలుస్తోంది. శిథిలమైన ఆలయాన్ని 13వ శతాబ్దంలో అనవేమారెడ్డి పునర్నిర్మాణం చేసి వసతులు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఎరయ తొండయ చోళుడు క్రీ.శ. 1050, 1065 మధ్య అద్భుతమైన వాడపల్లి దుర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలుస్తోంది. 12వ శతాబ్దంలో రెడ్డి రాజులు ఈ ప్రదేశంలో పట్టణ నిర్మాణానికై తవ్వకాలు జరుపుతుండగా స్వామి వారి విగ్రహం బయట పడిందని, వారు అక్కడే ఆ విగ్రహాన్ని ప్రతిష్ఠించి క్రీ.శ. 1377లో ఆలయ నిర్మాణం చేసినట్లు శాసనాల ద్వారా అవగతమవుతోంది.

### పుష్కరాల సమయంలో దర్శించుకోదగ్గ ఇతర ఆలయాలు

వీటితో పాటు మాగనూరు మండలం తంగిడి పుష్కర ఘాట్ సమీపంలోని వల్లభేశ్వరస్వామి ఆలయం, దత్తాత్రేయస్వామి ఆలయం, రామలింగేశ్వరస్వామి, గుడెబల్లూరు ఘాట్ స్వయంభూ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి, మక్తల్ మండలం పస్పుల ఘాట్ సమీపంలోని శ్రీదత్తాత్రేయస్వామి . పరెవుల ఘాట్ సమీపంలోని శంకర లింగేశ్వర స్వామి ఆలయాలు దర్శించుకోవచ్చు. అలాగే ఆత్మకూరు మండలం నందిమల్ల ఘాట్ సమీపంలోని శివాలయం, మూలమల్ల ఘాట్ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం, జూరాల ఘాట్ దగ్గర శివాలయాలు. పెబ్బేరు మండలం రంగాపూర్ ఘాట్ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయాలను దర్శించుకునే వీలుంది. ధరూర్ మండలం పెద్దచింతరేవుల ఘాట్ ఆంజనేయస్వామి ఆలయం, వీపనగండ్ల మండలం పెద్దమరూర్ ఘాట్ ఈశ్వర ఆలయం, జటప్రోలు మదనగోపాల స్వామి, కొల్లాపూర్ మండలం సింగోటం శ్రీలక్ష్మీనర్సింహ్మస్వామి ఆలయం, శ్రీ అగస్తేశ్వర ఆలయాలు కూడా పుష్కరాల సమయంలో దర్శించుకోవచ్చు. అలాగే, అమరగిరి ఘాట్ అమరేశ్వర ఆలయం, పెబ్బేరు మండలం గుమ్మడం ఘాట్ సమీపంలోని చెన్నకేశవస్వామి ఆలయం, రామ్‌పూర్ ఘాట్ శ్రీరామాలయం, ముంగమండిన్నె ఘాట్ శ్రీ ఆంజనేయస్వామి, రామాలయాలు. వీపనగండ్ల మండలం చెల్లపాడు ఘాట్ శివాలయం, కొల్లాపూర్ మండలం మంచాలకట్ట, మల్లేశ్వరం ఘాట్ సమీపంలోని శ్రీ రామతీర్థస్వామి ఆలయం, శివాలయం. అచ్చంపేట మండలం పాతాళగంగ పుష్కరఘాట్ దగ్గర్లోని దత్తాత్రేయ స్వామి ఆలయాలను దర్శించుకోవచ్చు. వీటితో పాటు ధరూర్ మండలం నెట్టెంపాడు శివాలయం, ఉప్పేరు, రేవులపల్లి ఘాట్ సమీపంలోని శివాంజనేయస్వామి ఆలయాలు, గద్వాల మండలం రేకులపల్లి ఘాట్ ఆంజనేయస్వామి ఆలయం, నదీ అగ్రహారం రామావధూత మఠం, బీరెల్లి చెన్నకేశవస్వామి ఆలయాలు, అలంపూర్ మండలం క్యాతూరు వెంకటేశ్వరస్వామి ఆలయం, గొందిమళ్ల ఘాట్ సమీపంలోని జూంకారేశ్వరీదేవి ఆలయాలు కూడా పుష్కర సమయంలో దర్శించుకునే మహాద్భాగ్యం కలుగుతుంది.

## జన్మనక్షత్ర పాదమును బట్టి శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం



హరిః ఓమ్..
అశ్వని 1వ పాదం
విశ్వం విష్ణు ర్వషట్కారో భూత భవ్య భవత్ ప్రభుః 01
భూతకృత్ భూతభృద్భావో భూతాత్మా భూతభావనః

అశ్వని 2వ పాదం
పూతాత్మా పరమాత్మా చ ముక్తానాం పరమాగతిః 02
అవ్యయః పురుష స్సాక్షీ క్షేత్రజ్ఞో క్షర ఏవచ
అశ్వని 3వ పాదం
యోగో యోగవిదాం నేతా ప్రధాన పురుషేశ్వరః 03
నారసింహవపు శ్రీమాన్ కేశవః పురుషోత్తమః
అశ్వని 4వ పాదం
సర్వ శ్శర్వ శ్శివ స్థాణుః భూతాది ర్నిధి రవ్యయః 04
సంభవో భావనో భర్తా ప్రభవః ప్రభురీశ్వరః
భరణి 1వ పాదం
స్వయంభూ శ్శంభు రాదిత్యః పుష్క రాక్షో మహాస్వనః05
అనాదినిదనో ధాతా విధాతా ధాతు రుత్తమః
భరణి 2వ పాదం
అప్రమేయో హృషీకేశః పద్మనాభో మరప్రభుః 06
విశ్వకర్మా మనుస్త్వష్టా స్థవిష్ఠః స్థవి రో ధ్రువః
భరణి 3వ పాదం
అగ్రాహ్య శ్శాశ్వతః కృష్ణో లోహితాక్షః ప్రతర్దనః 07
ప్రభూత స్త్రికకుద్ధామ పవిత్రం మంగళం పరమ్
భరణి 4వ పాదం
ఈశానః ప్రాణదః ప్రాణో జ్యేష్ఠః శ్రేష్ఠః ప్రజాపతిః 08
హిరణ్యగర్భో భూగర్భో మాధవో మధుసూదనః

కృత్తిక 1వ పాదం
ఈశ్వరో విక్రమీ ధన్వీ మేధావీ విక్రమః క్రమః 09
అనుత్తమో దురాధర్షః కృతజ్ఞః కృతి రాత్మవాన్
కృత్తిక 2వ పాదం
సురేశ శ్శరణం శర్మ విశ్వరేతాః ప్రజాభవః 10
అహ స్సంవత్సరో వ్యాళః ప్రత్యయ స్సర్వదర్శనః
కృత్తిక 3వ పాదం
అజ స్సర్వేశ్వర స్సిద్ధః సిద్ధి స్సర్వాది రచ్యుతః 11
వృషాకపి రమేయాత్మా సర్వయోగ వినిస్సృతః
కృత్తిక 4వ పాదం
వసు ర్వసుమనా స్సత్యః సమాత్మా సమిత స్సమః 12
అమోఘః పుండరీకాక్షో వృషకర్మా వృషాకృతిః
రోహిణి 1వ పాదం
రుద్రో బహుశిరా బభ్రుః విశ్వయోని శ్శుచిశ్రవాః 13
అమృత శ్శాశ్వతః స్థాణుః వరారోహో మహాతపాః
రోహిణి 2వ పాదం
సర్వగ స్సర్వవిద్భానుః విష్వక్సేనో జనార్ధనః 14
వేదో వేదవి దవ్యంగో వేదాంగో వేదవిత్ కవిః
రోహిణి 3వ పాదం
లోకాధ్యక్ష స్సురాధ్యక్షో ధర్మాధ్యక్షః కృతాకృతః 15
చతురాత్మా చతుర్వ్యూహః చతుర్దంష్ట్ర శ్చతుర్భుజః

రోహిణి 4వ పాదం
భ్రాజిష్ణు ర్భోజనం భోక్తా సహిష్ణు ర్జగదాదిజః 16
అనఘో విజయో జేతా విశ్వయోనిః పునర్వసుః
మృగశిర 1వ పాదం
ఉపేంద్రో వామనః ప్రాంశుః అమోఘ శ్శుచి రూర్జితః 17
అతీంద్ర స్సంగ్రహ స్సర్గో ధృతాత్మా నియమో యమః
మృగశిర 2వ పాదం
వేద్యో వైద్య స్సదాయోగీ వీరహా మాధవో మధుః 18
అతీంద్రియో మహామాయో మహోత్సాహో మహాబ లః
మృగశిర 3వ పాదం
మహాబుద్ధి ర్మహావీర్యో మహాశక్త ర్మహాద్యుతిః 19
అనిర్దేశ్యవపు శ్రీమాన్ అమేయాత్మా మహాద్రిధృత్
మృగశిర 4వ పాదం
మహేష్వాసో మహీభర్తా శ్రీనివాస స్సతాంగతిః 20
అనిరుద్ధ స్సురానందో గోవిందో గోవిదాం పతిః
ఆరుద్ర 1వ పాదం
మరీచి ర్దమనో హంసః సుపర్ణో భుజగోత్తమః 21
హిరణ్యనాభ స్సుతపాః పద్మనాభః ప్రజాపతిః
ఆరుద్ర 2వ పాదం
అమృత్యు స్సర్వదృక్ సింహః
సంధాతా సంధిమాన్ స్థిర ?

దిన పత్రిక తొలి సమయం
మంగళవారం 02 డిసెంబర్ 2025

# శోభిత ముందు జాగ్రత్త..
# ఇది మంచి నిర్ణయమే..



టాలీవుడ్ యంగ్ హీరో నాగా చైతన్య, ప్రముఖ నటి శోభిత దులిపాళ్ల ఎంగేజ్‌మెంట్ తో ఒక్కసారిగా వార్తల్లో నిలిచారు. పెద్దగా హడావుడి లేకుండా కుటుంబసభ్యుల సమక్షంలో నిశ్చితార్థం జరిగింది. నాగార్జున ఎంతో సంతోషంగా కొడుకు పెళ్లి పై స్పెషల్ ఫొటోలతో క్లారిటీ ఇవ్వడం ఓ వర్గం ఫ్యాన్స్ ను ఎంతగానో ఎట్రాక్ట్ చేసింది. అలాగే మరో వర్గం వారు ఊహించని విధంగా ట్రోల్స్ చేస్తూ ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది అసలు ఈ పుకార్లకు, విమర్శలకు స్టార్స్ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. ఒక నిర్ణయం తీసుకున్నప్పుడు వారు ఏ విధంగా ఆలోచించారు ఎన్ని రకాలుగా మాట్లాడుకుని ఉంటారు అనే అవగాహన లేకుండా మాట్లాడడం ఏమాత్రం కరెక్ట్ కాదు. లేనిపోని దుష్ప్రచారాలను సమర్థించడానికి ఎవరికీ హక్కు లేదు. ఇక సోషల్ మీడియా ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా రద్దీగా మారింది. ఇది నాగా చైతన్య, శోభితల మీద గట్టి ప్రభావం చూపింది. అయితే ఇలాంటి పరిస్థితే రాబోతుందనే భావనతోనే శోభిత దులిపాళ్ల ముందుగా కొన్ని చర్యలు తీసుకున్నట్లు అనిపిస్తోంది. గత మూడునెలల నుంచి ఆమె సోషల్ మీడియా ఖాతాలను డీ యాక్టివేట్ చేసుకుంది. అంతకుముందు, నాగా చైతన్యతో విడాకులు పొందిన సమయంలో ఇదే పరిస్థితిని ఎదుర్కొన్నాడు. కాబట్టి, ఈసారి శోభిత కూడా అదే మార్గాన్ని ఎంచుకున్నట్లుంది.

ఇక పర్సనల్ విషయంలో ఎవరో చేసిన కామెంట్స్ కు అనవసరంగా క్లారిటీ ఇవ్వకూడదు అని ఆ స్పేస్ కు ఆమె ముందుగానే దూరమైంది. వ్యక్తిగత విషయాలపై ఇంత రాద్ధాంతం చేయడం ఎంతవరకు కరెక్ట్ అనేది ఆలోచించాల్సిన విషయం. కొంత మంది వ్యక్తిగత జీవితాలను రక్షించుకోవడానికి సోషల్ మీడియాను దూరంగా ఉంచడం ఒక సరైన మార్గం కావచ్చు. సమాజంలో వ్యక్తిగత గోప్యత పట్ల మరింత గౌరవం అవసరం, మరియు ప్రజలు తమ జీవితాలను ప్రదర్శించే ఈ మాధ్యమంలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మరికొందరి భావన.

# రెండు కత్తులతో మహేష్..
# ఆ సినిమా చేసి ఉంటే..





ఈరోజు సూపర్‌స్టార్ మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు సోషల్ మీడియాలో ఒక ట్రెండ్ క్రియేట్ చేస్తున్నారు. హ్యాపీ బర్త్ డే మహేష్ బాబు అనే ట్యాగ్ ఒక రేంజ్ లో వైరల్ అవుతోంది. ఇక అల్ టైమ్ బెస్ట్ హిట్స్ లో ఒకటైన 'మురారి' సినిమా మళ్ళీ థియేటర్స్‌లో విడుదల చేయడం ద్వారా ఈ వేడుకలు మరింత ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. మహేష్ తో సినిమాలు చేసిన నిర్మాణ సంస్థలు స్పెషల్ పోస్టర్స్ తో విషెస్ అయితే అందించారు. ఈ సందర్భంగా, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కూడా మహేష్ బాబుకు సంబంధించిన కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో మహేష్ రెండు చేతుల్లో రెండు ఆయుధాలు పట్టుకొని పవర్ఫుల్ లుక్‌తో ఆకట్టుకున్నారు. ఈ పోస్టర్ చూసిన అభిమానులు వివిధ రకాలుగా కామెంట్స్ చేస్తున్నారు. మహేష్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్లో ఆ మధ్య రక్తపాతకథతో కూడిన చిత్రంగా అనౌన్స్ చేయబడింది. అయితే, ఆ ప్రాజెక్ట్ రద్దు చేయబడింది, దాని స్థానంలో 'గుంటూరు కారం' అనే చిత్రం తెరకెక్కింది. ఈ పోస్టర్ మహేష్ అభిమానుల్లో కొంత నిరాశ కలిగించింది. "మహేష్‌ని ఇలా గంభీరంగా చూపించే సినిమా కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నాం. ఈ సినిమా ఎందుకు రద్దు చేసి, 'గుంటూరు కారం' తీసుకున్నారు?" అంటూ ఒక అభిమాని తన ఆవేదన వ్యక్తం చేశారు.మహేష్ బాబు నుంచి ఇలాంటి ఇన్టెన్స్ యాక్షన్ చిత్రాన్ని కోరుకుంటున్న అభిమానులు, ఈ కొత్త పోస్టర్ చూసి ఆ నిరాశను పంచుకున్నారు. 'గుంటూరు కారం' చిత్రం ఒక మామూలు కమర్షియల్ సినిమా అయిందని, యాక్షన్ థ్రిల్లర్ రూపంలో మహేష్‌ని చూడాలని కోరుకుంటున్నారని అభిమాను లు భావిస్తున్నారు. ప్రస్తుతం మహేష్ ఈ లుక్ పోస్టర్‌తో తన అభిమానులను ఆకట్టుకున్నారు. ఈ పోస్టర్ మహేష్ బాబు యొక్క మునుపటి చిత్రాలకన్నా భిన్నంగా ఉండటంతో, ఆయనలోని యాక్షన్ కోణం మరింత ప్రదర్శించబడిందని అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి, మహేష్ బాబు కొత్త లుక్ పోస్టర్‌తో అభిమానుల్లో కుతూహలం నెలకొంది. ఇక మహేష్ నెక్స్ట్ రాజమౌళి దర్శకత్వంలో ఒక యాక్షన్ అడ్వెంచర్ సినిమాను తెరపైకి తీసుకు రానున్నాడు. ఈ సినిమా కోసం ఫ్యాన్స్ వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు అని చెప్పవచ్చు. ఇక దర్శకుడు రాజమౌళి మాత్రం సినిమా స్క్రిప్ట్ కోసమే చాలా ఎక్కువ టైమ్ తీసుకుంటున్నాడు.

# తాప్సీ కంబ్యాక్ సీక్వెల్‌తో
# ప్లాన్ చేసిందా?

తాప్సీ బాలీవుడ్ కి వెళ్లిన తర్వాత మళ్లీ టాలీవుడ్ వైపు చూసింది లేదు. మధ్యలో 'మిషన్ ఇంపాజిబుల్' అనే సినిమా చేసింది గానీ, అది ఫ్లాప్ అవ్వడంతో పాటు, రిలీజ్ కి ముందు పెద్దగా ప్రచారం కూడా లేకపో వడంతో ఆ సినిమా గురించి తెలిసింది తక్కువే. అలా తాప్సీ పూర్తిగా బాలీవుడ్ కే పరిమితమైంది. లక్కీగా అమ్మడు అక్కడ సక్సెస్ అయింది. టాలీవుడ్ లో ఫెయిలైనా బాలీవుడ్ మాత్రం కలిసొచ్చింది. ఆ తర్వాత మళ్లీ అమ్మడి నోట టాలీవుడ్ మాటే లేదు. అయితే తాజాగా తాప్సీ టాలీవుడ్ లో కంబ్యాక్ కి రెడీ అవుతున్నట్లు ఓ వార్త వినిపిస్తుంది. తాప్సీ ప్రధాన పాత్రలో మహి. విరాఘవ తెరకెక్కించిన 'ఆనందో బ్రహ్మ' ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. కామెడీ హారర్ థ్రిల్లర్ గా తెరకెక్కిన సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది. దీంతో మహి. వి. రాఘవ ఇప్పుడీ చిత్రానికి సీక్వెల్ ప్లాన్ చేస్తున్నాడు. ఇందులో మళ్లీ తాప్సీనే లీడ్ రోల్ కి ఒప్పిస్తున్నాడుట. వీలైనంత వరకూ సినిమాలో పాత పాత్రల్ని కంటున్యూ చేస్తూనే కొత్త పాత్రల్ని యాడ్ చేయాలని భావిస్తున్నారు. దీంతో తాప్సీ ఒప్పుకుంటే యధావిధిగా తన పాత్ర తనికి ఉంటుందని తెలుస్తోంది. మరి తాప్సీ ఒప్పుకుంటుందా? లేదా? అన్నది చూడాలి. ప్రస్తుతం తెలుగు సినిమా పాన్ ఇండియాలో సంచలనమవుతోంది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ నటులే టాలీవుడ్ కి వచ్చి నటిస్తున్నారు. మరి తాప్సీ వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటుందా? వదులుకుంటుందా? అన్నది చూడాలి. ప్రస్తుతం అమ్మడు బాలీవుడ్ లో బిజీగా ఉన్నసంగతి తెలిసిందే.



# మమ్మీ జీ సాంగ్.. అదరగొట్టిన మౌనీరాయ్



ఈ మధ్యకాలంలో హిందీ సినిమాలు తెలుగులో రిలీజ్ అయ్యి సక్సెస్ అందుకుంటున్నాయి. గత ఏడాది షారుఖ్ ఖాన్ నుంచి వచ్చిన పఠాన్, జవాన్ సినిమాలు రెండు కూడా తెలుగులో సూపర్ హిట్ అయ్యాయి. యాక్షన్ బ్యాక్ డ్రాప్ కథలతో తెరకెక్కే సినిమాలకి తెలుగులో మంచి ఆదరణ లభిస్తూ ఉంటుంది. ఇదిలా ఉంటే జాన్ అబ్రహం హీరోగా నిఖిల్ అద్వానీ దర్శకత్వంలో తెరకెక్కిన హైవోల్టేజ్ యాక్షన్ ప్యాక్డ్ మూవీ వేదా.ఁఈ సినిమా తెలుగులో కూడా అదే పేరుతో రిలీజ్ అవుతోంది. రీసెంట్ గా వచ్చిన ట్రైలర్ కి మంచి స్పందన వస్తోంది. ఆగష్టు 15న ఈ సినిమాని వరల్డ్ వైడ్ గా ప్రేక్షకుల ముందుకి తీసుకొని రాబోతున్నారు. ఇదలా ఉంటే ఈ సినిమా నుంచి తాజాగా మమ్మీ జీ అంటూ సాగే ఐటెం సాంగ్ ని ప్రేక్షకుల ముందుకి తీసుకొచ్చారు. ఈ సాంగ్ కి మనన్ భరద్వాజ్ సంగీతం అందించారు. యనమండ్ర రామకృష్ణ తెలుగులో లిరిక్స్ ని రాశారు. ఈ సాంగ్ లో మౌనీ రాయ్ గ్లామర్ షో ప్రేక్షకులకి బాగా కనెక్ట్ అయ్యింది. సాంగ్ కూడా పర్వాలేదనే టాక్ తెచ్చుకుంది. మౌనీరాయ్ కోసం ఈ సాంగ్ ని చూస్తున్నాం అంటూ మెజారిటీ తెలుగు ఆడియన్స్ కామెంట్స్ చేస్తూ ఉండటం విశేషం. దీనిని బట్టి ఈ బ్యూటీకి తెలుగులో ఎంత ఆదరణ ఉందో అర్ధం చేసుకోవచ్చు.అయితే వేదా మూవీ కాన్సెప్ట్ కూడా చాలా ఇంటరెస్టింగ్ ఉందని సినీ విశ్లేషకులు అంటున్నారు. ఇందులో జాన్ అబ్రహం ఆర్మీ సోల్జర్ గా నటిస్తున్నాడు. అలాగే ఒక గ్రామంలో ప్రజలని పీడించే విలన్ కి వ్యతిరేకంగా అతను పోరాటం చేస్తాడని తెలుస్తోంది. సర్వారి, తమన్నా భాటియా ఈ చిత్రంలో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. అయితే సర్వారి పాత్ర మూవీలో చాలా పవర్ ఫుల్ గా ఉండబోతోందని ట్రైలర్ బట్టి అర్ధమవుతోంది. ఈ మధ్యకాలంలో సర్వారి బాలీవుడ్ వరుస సినిమాలలో అవకాశాలు సొంతం చేసుకుంటూ దూసుకుపోతోంది. అసీమ్ అరోరా వేదా సినిమాకి కథ అందించారు. గత ఏడాది షారుఖ్ ఖాన్ పఠాన్ సినిమాలో ప్రతినాయకుడిగా జాన్ అబ్రహం ప్రేక్షకుల ముందుకొచ్చారు. జీ స్టూడియోస్, ఎమ్మాయ్ ఎంటర్టైన్మెంట్, జె.ఏ ఎంటర్టైన్మెంట్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జాన్ అబ్రహం మూవీకి నిర్మాణ భాగస్వామిగా ఉన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101